# హకీకత్

## అరున్. జయంతి

తుషార చాలా రోజుల తర్వాత ఆ ఇంట్లో అడుగుపెట్టింది. ఈసారికూడా మరచిపోకుండా కుడికాలే ముందుపెట్టింది.

ఆరోజు పసుపు బట్టలతో, పారాణి పాదాలతో బ్యాండు మేళాలు, బంధువుల మధ్య తలొంచుకుని నవవధువుగా గృహప్రవేశం చేసింది.

అప్పుడు హృదయంలో ఏదో అలజడి — శరీరంలో వణుకు — కళ్ళనిండా బెరుకు వుండింది. తెలియని మనుషుల కొత్త రకపు బంధుత్వాల మధ్య అడుగు తీయాలంటే ఏమిటోగా, కదలాలన్నా ప్రతి కదలికను ఎవరో గమనిస్తున్నారనే అనీజీగా వుండేది. పెళ్ళయిన రోజే ఇక్కడకు వచ్చేసింది. మళ్ళీ మూడు రాత్రులకని వెళ్ళడం... అదో మళ్ళీ ఇప్పుడు వచ్చింది.

తుషారలో ఆ రోజుటి భావాలు లేవు. ఆలోచనలు మాత్రం పరిపరివిధాలుగా పోతుంటే అతికష్టంగా మనసును అదుపులో పెట్టుకోవాలని ప్రయత్నిస్తూ చేయకూడని పనేదో చేస్తున్నట్టు బెరుకు ఆమెలో.

> అందరి మొహంలో అదే భావం. ఆ మాటలు వినడం చేతకాలేదు. ఇంటా బయటా బంధువులకు, తెలిసినవాళ్ళకు తనో న్యూస్ అయిపోయింది. తను అలా కాదని, అందరాడాళ్ళలాగే వున్నానని తనకు మాత్రమే తెలుసు.

ప్రశాంతంగా వున్న వాతావరణంలో తుషార రాక తుఫాను సృష్టించింది. సరదాగా కులాసాగా కబుర్లు చెప్పుకుంటున్న అందరూ గప్‌చిప్ అయిపోయారు. ఆమెకు తెలుసు అందరి చూపులు తీక్షణంగా తననే పట్టి పట్టి చూస్తున్నాయని అందుకే తలొంచుకుని ఒదిగి కూర్చుంది ఓ మూల.

"అమ్మా! అమ్మా తుషార వదిన వచ్చిందే" పరిగెత్తుకొచ్చిన ఆయాసంతో వగరుస్తూ తల్లికి ఆ న్యూస్ అందించింది వనజ.

"తుషార ఎవరే! వదిన తుషారా? ఓహో తుషారనా! ఏమిటి నిజంగానే ఏమండీ తుషార వచ్చిందట" గుబుక్కున శారదమ్మ భర్తతో చెప్పింది. ఒక్క క్షణం అర్థం కాలేదు రామచంద్రానికి.

"తుషారెవరు?"

"అయ్యో మరచిపోయారా! అదేనండి మనకోడలు'

"ఇన్ని సంవత్సరాల తరువాత మళ్ళీ ఈ గడపెందుకు తొక్కింది? ఎవరు రానిచ్చారు?" ఆశ్చర్యం, కోపం మిళితమైన గొంతుతో అడిగాడు.

"ఒకరు రానిచ్చేదేమిటి. ఆమే సరాసరి వచ్చేసింది. వెంట తండ్రి వున్నాడు"

"అయినా ఎవరికోసం వచ్చింది. ఏం మొహం పెట్టుకొని వచ్చింది. సరే ఇప్పుడేం గొడవ చెయ్యొద్దు. రాజేష్‌కి ఈ విషయం తెలుసా?"

తల్లికి చెప్పగానే వనజ రాజేష్‌కి కూడా చెప్పింది. ఎక్కడి హృదయాంతరాలలో మూసుకుపోయిన జ్ఞాపకాల పొరలమధ్య దాగిన ఓ రూపం అతని కళ్ళముందు నిలిచింది.

ఆడవాళ్ళలో అప్పటికే గుసగుసలు మొదలయ్యాయి కొందరికి మాత్రమే ఆమెవరో తెలుసు. మరికొందరు ఆ కొందరిని అడిగి తెలుసుకుంటున్నారు.

"మన శారదమ్మ కోడలు. పెళ్ళయిన వారం రోజులకే వదిలేశారు"

"ఈవిడే రాజేష్ మొదటిభార్య"

"మనిషి కుందనపు బొమ్మలా వుంది. ఏమయిందేమిటి?"

"అది సరె మళ్ళీ ఇప్పుడు ఎందుకొచ్చిందట"

దోషిని ఇంటరాగేషన్ చేసే పోలీసు ఆఫీసర్లా గుచ్చిగుచ్చి చూడసాగారు. ఏం జరుగుతుందో! అందరిలో అపుకోలేని ఆరాటం.

"సుధా నీ సవతి వచ్చిందే" ఎవరో వచ్చి చెప్పడంతో పిల్లాడికి స్నానం చేయిస్తున్న సుధ చేతిలోని చెంబు జారిపడింది. గుండె గుభిల్లుమంది.

ఇక తిరిగిరాదు అనుకున్న ఆమె తిరిగి రావడం ఏమిటి? దేనికోసం వచ్చింది. ఆస్తి కావాలంటుందా? అయినా ఇలాంటి భార్యకు భర్త ఆస్తిపై హక్కు వుంటుందా? ఏమో ఈ విషయాలు తనకు తెలియవు. ఒకవేళ ఆ హక్కే వుంటే తను, తన పిల్లల గతి ఏమవ్వాలి?

ఒక్కసారిగా సుధలో ఎన్నెన్నో ప్రశ్నలు. అంతకుమించి ఆమె ఆడమనసు గిలగిల్లాడింది.

కళ్ళల్లో నిబ్బునురగపోయి ఏడుస్తున్న పిల్లాడిని పిన్నికి అప్పజెప్పి బొడ్లో దోపుకున్న చీరతో అలాగే ఇంట్లోకి వెళ్ళింది.

"బావగారు ఏదో తెలిసి తెలియని వయసులో నా కూతురు అలా ప్రవర్తించింది. మీ దగ్గరే వుంచుకోండి. మీరు కాదంటే దాని బ్రతుకేమవుతుంది. ఎక్కడకు వెళుతుంది" పరశురాం రామచంద్రం చేతులు పట్టుకున్నాడు.

పెళ్ళిలో కన్నీళ్ళతో అల్లుడి పాదాలు కడిగాడు. ఇప్పుడా కన్నీళ్ళతోనే రామచంద్రం గుండె కరగడానికి ప్రయత్నిస్తున్నాడు.

"ఇదెక్కడి పద్ధతి బావ! ఆ రోజే మీ అమ్మాయికీ మా అబ్బాయికి తెగతెంపులు అయిపోయాయి. మళ్ళీ వాడికి పెళ్ళిచేసాము. మీ అమ్మాయిని తీసుకుని మేమేం చేయాలి" చేతులు విడిపించుకున్నాడు.

"పెళ్ళయితే ఏమయింది! ఈ కాలంలో రెండో పెళ్ళి చేసుకుంటున్నారు. మీ దగ్గరే ఇంత తిని పడి వుంటుంది. దయచేసి కాదనకండి" దీనంగా బ్రతిమిలాడాడు.

కులపు పెద్దలు కలుగజేసుకున్నారు. చివరకు నిర్ణయాన్ని రాజేష్‌పై వదిలేశారు.

రాజేష్ కళ్ళల్లో తుషార రూపమే మెదులుతుంది. ఆ రోజుటి తుషారకు, ఈ తుషారకు ఎంతో తేడా. కాలం ఆమెలో ఎన్నో కొత్త అందాలు తెచ్చిపెట్టింది. నిండుగా, ఒంపుసొంపులతో సెక్సీగా కనబడింది రాజేష్ కళ్ళకు.

పోనీ మరోసారి ట్రస్ట్ చేస్తేనో! పార్కుల్లో, కాలేజీల దగ్గర ఎన్ని గాలాలు వేసిన ఇలాంటి అందం దొరకదు.

"పోనీలే నాన్న వుండనీ ఏదో ఆడపిల్ల" ఆమెని వుంచుకోవడంలో తనకేం స్వార్థం లేనట్టు, స్త్రీజాతిని ఉద్ధరిస్తున్నట్టు పలికాడు.

"తీరా ఇప్పుడు వద్దంటే పెళ్ళిలో ఇచ్చిన కట్నం, ప్లాట్ అన్నీ ఇచ్చెయ్యాల్సి వుంటుందేమో!" ఇలా వున్నాయి రామచంద్రం ఆలోచనలు.

"రాజేష్ ట్రాన్స్‌ఫర్ అయి సుధ పిల్లలతో వెళ్ళిపోయిన తుషార తనకు అన్ని పనుల్లో చేదోడువాదోడుగా వుంటుంది. పనిమనిషిలా పడి వుండనీ" శారదమ్మ తనకు కలిగే లాభాలు బేరీజు వేసుకోసాగింది.

"వుండనీ అన్నయ్యా నాకోడలు నా ఇంటికి కాక మరెక్కడికి వెళుతుంది" పెద్ద ఔదార్యాన్ని ప్రదర్శించింది శారదమ్మ


వనజ నిశ్చితార్థం. బంధువులు చాలామంది వచ్చారు తుషార రాక నాలుగైదు రోజుల్లోనే ఊరూవాడ చేరిపోయింది.

* * *

"కొత్తల్లుడు అలిగాడు అన్నం తినడంలేదు" పరుగెత్తుకొచ్చాడు తుషార మేనమామ శంకర్.

గుండెలమీదున్న బరువు దిగిందన్న ఆనందంలో వున్న మహోదమ్మ పరశురాం గుండెలు తిరిగి గుబగుబలాడాయి.

ఒప్పుకున్న కట్నం పూర్తిగా ఇచ్చేశారు. స్కూటర్ కూడా వచ్చేసింది. మరి ఇంకేం కావాలి? ఏం




తక్కువయింది?

"పుణ్యానికి పుట్నాలంటే ఇంటిదగ్గరకూడా మా నాన్న వున్నాడు. అదే డబ్బులకయితే నేను చిన్నోడ్ని. మా నాన్న ముసలివాడు వంటికి వలగవు అనే మనుషుల్‌రా వాళ్ళు. నీ మెతకతనం చూసి బాగా ఆడిస్తున్నారు. వెళ్ళరా నాయనా ఏం కావాలో కనుక్కో' ' పరశురాం తల్లి బాధగా అంది. ఇస్తానన్నవి టైం ప్రకారం ముట్టజెప్పినా రాజేష్ అలకపాన్పు ఎక్కాడు. కారణం కలర్ టివి కావాలిట.

"ఇదేమైనా చాక్లెట్టా! అడగ్గానే షాప్‌కెళ్ళి కొనివ్వడానికి. అంత డబ్బు ఇంత త్వరగా ఎలా వస్తుంది?" చీర చెంగుతో కళ్ళు తుడుచుకుంది యశోదమ్మ.

అల్లుడిని బ్రతిమిలాడడానికి వెళ్ళాడు పరశురాం. గదిలో తల చిక్కుల్ని తీసుకుంటున్న తుషారకు రాజేష్ అలగడం, తండ్రి బ్రతిమిలాడడానికి వెళ్ళడం తెలుస్తూనే వుంది.

తుషారకు రాజేష్‌పై అసహ్యం కలిగింది. అసలే కుదురుతుందా! లేదా! అని అనుమానపడగా పడగా కుదిరింది. మొదట కట్నం తక్కువ వద్దన్నారు. మళ్ళీ కొన్నిరోజుల తర్వాత అబ్బాయి అమ్మాయిని మరొకసారి చూస్తాడని వచ్చారు. కట్నందగ్గర పేచీ పెట్టారు. ఆ తరువాత స్కూటర్ కావాలన్నారు. ఈ తతంగం అంతా అయి పెళ్ళయింది అని అనుకునే టైంకి సంతోషం మిగలనివ్వకుండా ఇప్పుడు ఇదో గొంతెమ్మ కోరిక.

చిన్నత్త, పిన్ని, పెద్దమ్మ కూతురుల మాటలు ఆమె చెవిలో పడ్డాయి.

"ఛీఛీ ఈ మగాళ్ళు రానురాను మరీ మితిమీరిపోతున్నారు. కట్నంపేరిట ఆడపిల్ల తండ్రిని పీక్కుతింటారు. పెళ్ళికాగానే పెళ్ళాన్ని పీల్చి పిప్పిచేస్తారు"

"నిజమే. ఇప్పుడేం తక్కువయిందని దొరగారు అలకపాన్పు ఎక్కాడు. ఒకవేళ కలర్ టి.వి. లేకుండా మంచమెక్కడేమో" కిసుక్కున నవ్వింది పిన్ని.

"దేనికైనా ఓ హద్దు వుంటుంది. అదీ ఇదీ కావాలని అడిగే ఈ బెగ్గర్స్‌ని చెప్పుచ్చుకు కొట్టాలి. తన తప్పులేక రేపుకు గురైన ఆడది శీలం లేనట్టుకాదు. మానాభిమానాలు లేని ఈ బేవార్సుగాళ్ళ దగ్గర పడుకునే ఆడదానికి శీలంపోయినట్లు" మరీ పచ్చిగా కామెంట్ చేసింది మేనత్త.

"ఏం మాటలవి. వూరుకో. అవతల ఆ అమ్మాయి వుంది. తుషారని తలుచుకుంటే గుండె తరుక్కుపోతుంది. ఇప్పుడే ఇలా వుంటే రేప్పొద్దున ఎంత వేపుకుతింటాడో. ఇద్దరిమధ్య వయసు తేడా బానే వుంది. ఇదసలే ఏం తెలియనిది. నోట్లో నాలుక లేదు. ఎలా నెగ్గుకు వస్తుందో"

పరశురాం రాకతో అందరూ నిశ్శబ్దమైపోయారు.

తండ్రిని పరీక్షగా చూసింది తుషార. ఎన్నో రోజులనుండి అనారోగ్యంతో బాధపడినట్టు పీక్కుపోయింది ఆయన మొహం. ఆయన పెదాలపై నవ్వువుందికాని జీవం లేదు. పరశురాం నడక భారంగా, ఆ ఖర్చు ఎత్తలేనట్టు భుజాలు కృంగిపోయి వున్నాయి. ఎంత బయటపర్చరాదనుకున్నా, దాచుకునే ప్రయత్నం చేస్తున్నా ఆయన కంటిక్రింద పరచుకున్న నీలినీడలు స్పష్టంగా తెలుపుతున్నాయి.

తుషార కళ్ళలో నీళ్ళు చిప్పిల్లాయి.

"ఇప్పటికే ఎంతో అప్పయింది. ఈ అప్పుకూడా ఎలా తీరుస్తావ్ నాన్నా. నిన్నింతగా క్షోభ పెడుతున్న నన్ను క్షమించు. ఏ విధంగానైనా నీ బాధ తీర్చలేను" మూగగా రోదించింది ఆమె హృదయం. రాజేష్‌పై ఏర్పడిన అసహ్యం, కోపం ఆమె నరనరాలలో జీర్ణించుకుపోయింది. మనుషుల్ని సజీవంగా పీక్కుతినే రాక్షసుడిలా కనిపించసాగాడు.

అన్ని లాంఛనాల మధ్య రాజేష్ వున్న గదిలోకి పంపించారు తుషారను. భయంభయంగా అతనిముందు నిలుచుంది.

"నీ చీర విప్పేయ్!" ఆమె గుండెలపై చెయ్యేస్తూ అన్నాడు. ఆ స్పర్శ... వళ్ళంతా భయంతోకూడిన జలదరింపు. కలర్ టి.వి. ఇస్తేనే తన దగ్గరకొచ్చిన రాజేష్ వికృతంగా కనిపిస్తున్నాడు.

"వుహూ... వద్దు ఇలాంటి మొగుడు నాకేం వద్దు. ఈ రోజుతో మొదలై ఇక నన్ను జీవితాంతం కాల్చుకుతింటాడు నా శరీరాన్ని ముట్టుకునే అర్హత వీడికి లేదు" మనసు ఎదురు తిరగసాగింది.

అతనికది మొదటిసారి కాకపోవచ్చు. కాని తుషార ఏ తుమ్మెద రెక్కలుసోకని ముగ్ధ.

ఆడది కేవలం సెక్స్ కోసమే అనుకునే అతను.

తనలాగే ఆమెలో కేవలం కోరికలు మాత్రమే. వుంటాయని అనుకునే అతను ఆమెను పువ్వులా నలిపెయ్యసాగాడు.

ఆడదాన్ని చూడగానే మగాడిలో కోరికలు బాంబ్‌లా బస్ట్ అవుతాయి.

కాని స్త్రీలో మనసిచ్చిన మగాడి సమక్షంలోనూ కొంతసేపటికి సెక్స్ కోరిక మెల్లగా విచ్చుకుంటుంది.

బ్లూఫిలింలా పైత్యం తలకెక్కిన రాజేష్ పిచ్చిగా ఆమెపై పడ్డాడు. ఆమె అతని మొహంలో కనిపించిన క్రూరత్వానికి భయపడి రాజేష్‌ని ఒక్క త్రోపు తోసింది.

అతను తుషారను మూడు రాత్రులు ప్రయత్నించాడు. నాలుగోరోజు పారిపోయి పుట్టింట్లో దాగుకుంది. తల్లిదండ్రులు కొట్టినా తిట్టినా భర్త దగ్గరకు వెళ్ళనని మొండికేసింది.

ఎవడినో ప్రేమించి ఆ డ్రామా ఆడుతుందన్నారు. అసలీ ఆడదే సంసారానికి పనికిరాదన్నారు మగపెళ్ళివారు. అంతే. విసుగొచ్చి మధ్యలో ఓ రచయిత వదిలేసిన కథలా... రాజేష్ తుషార ఆమె బాధలు ఆమెని వదిలి వెళ్ళిపోయాడు. పెళ్ళయి గోరింటాకు ఎరుపు తగ్గకముందే ఏ అచ్చటా ముచ్చటా తీరకుండా పుట్టింట్లోనే వుండిపోయింది తుషార.

* * *

తలుపు చప్పుడయి ఆలోచనల్లో నుండి తేరుకుంది తుషార. గడియవేస్తూ ఆమెవైపు చూసి నవ్వాడు రాజేష్. ఆ నవ్వులో విజయగర్వం వుంది. అహం వుంది.

ఇప్పుడుకూడా రాజేష్ అంటే అసహ్యంగా వుంది.

కాని పరిస్థితులను అర్థం చేసుకోవడంవల్ల ఆ భావం సర్దుబాటుగా మారింది.

తను లక్ష్యసాధనకొరకు ఇక్కడకొచ్చింది. అది పూర్తయిన తరువాత...!

రాజేష్ ఆమెను బలంగా కౌగలించుకోవడంతో తుషార ఆలోచించడం మానేసింది.

* * *

తుషారను చూసినప్పుడల్లా సుధ మనసు కుతకుతలాడిపోతుంది. అక్కడే వుండక తన కాపురంలో నిప్పులు పోయడానికి వచ్చింది. భర్త వద్దనక వుంచుకున్నాడు.

తుషార వంటింట్లోకి రాగానే చివ్వున అక్కడినుండి వెళ్ళిపోబోయింది సుధ. తుషార ఆమె చెయ్యి పట్టుకుని ఆపింది.

"నాకు తెలుసు సుధా నేనంటే నీకెంత కోపం వుందో! నీకు సవతిగా వుందామని రాలేదు"

"అలాంటిదానివి ఎందుకొచ్చావ్?" రోషంగా అంది సుధ. ఆమె ముక్కుపుటాలు అదురుతున్నాయి.

"ఎందుకో ఇప్పుడు చెప్పను. త్వరలోనే తెలుస్తుంది. కానీ నన్ను నమ్ము ప్లీజ్. శత్రువులా చూడకు."

తుషార చెయ్యి వదలడంతో సుధ వెళ్ళిపోయింది.

వంటరిగా మిగిలిపోయిన తుషార చుట్టూ మళ్ళీ ఆలోచనలు చుట్టుముట్టాయి.

* * *

గుంపుగా వున్న ఆడవాళ్ళ దగ్గరకు తుషార వెళ్ళి కూర్చుంది. తుషారను చూడగానే అక్కడ నిశ్శబ్దం ఆవరించింది. ఒకరినొకరు మోచేతులతో పొడుచుకున్నారు. కనుసైగలు చేసుకున్నారు.

"పరశురాం రెండో కూతురు. పెళ్ళయిన వారం రోజులకే వదిలేశారామెను"

"మొన్న నేను చెప్పాను చూడు పిన్ని ఈ అమ్మాయి గురించే"

"పైకి చూడడానికి బావుందిలే. కాని లోపలే సంసారానికి పనికిరాదట" అందరి మొహంలో అదే భావం.

ఆ మాటలు వినడం చేతకాలేదు.

ఇంటా బయటా బంధువులకు, తెలిసినవాళ్ళకు తనో న్యూస్ అయిపోయింది. తను అలా కాదని, అందరాడాళ్ళలాగే వున్నానని తనకు మాత్రమే తెలుసు.



### పాపం

"శేఖర్. చేసిన పాపం చెబితే పోతుందా?"

"ఎందుకు పోదు? పోతుంది. ఇంతకీ ఏ పాపం చేశావేం?"

"నా వల్ల నీ చెల్లెలు తల్లి కాబోతోంది."

—జి.ప్రతాప్ (విశాఖపట్నం)




### సెంటిమెంటు


నిర్మా: దర్శకుడు ఓంప్రకాశ్ తన చిత్రాల టైటిల్స్ ఇంగ్లీష్ అక్షరం 'ఎ'తో మొదలయ్యేలా చూస్తుంటాడు.

ఇప్పుడీవ ఎ సెంటిమెంట్ అమితాబ్ బచ్చన్‌కి కూడా వున్నట్టు కన్పిస్తోంది. ఆజ్ కా అర్జున్ హిట్ అవడంతో రాబోయే తన చిత్రాలు అజూబా, అకేలా కూడా హిట్ అవుతాయని ఎంతో ఆశగా వున్నాడుట.

ఈ కొత్త నమ్మకం ఎంత వరకూ నిజమవుతుందో చూద్దాం!

-ఆరెల్లెల్





తిక్క

ప్రియురాలితో కోపంగా అరుస్తూ అన్నాడు శాయి.

"టిఫిన్ బిల్ నేనిస్తానంటే వినవే?"

"అబ్బ బట్టల షాపింగ్‌లో నువ్వే ఇద్దువుగానిలే" ముద్దుగా పలికి చెప్పింది.

"!!?"

—ఆడారి కేశవరావు (అనకాపల్లి)

వీళ్ళ నోరు ఎలా మూయించడం.

పందిట్లో వున్న తల్లిని పక్కకు పిలిచి చెప్పింది తుషార.

"అమ్మా నేనింటికి వెళ్ళిపోతున్నా"

ఎర్రబడ్డ కూతురి మొహం చూడగానే గ్రహించిందావిడ.

"ఏం జరిగింది?"

నోటితో చెప్పలేక తలూపుకుంది. అలాంటి పరిస్థితుల్లో తుషారను ఒంటరిగా పంపలేకపోయింది. చెయ్యకూడనిదేదో చేసేస్తుందని భయం.

"పద నేనుకూడా వస్తున్నా" దారిలో అంది యశోదమ్మ

"ఏం జరిగి వుంటుందో ఊహించగలను షారు. నువ్వెక్కడికి వెళ్ళినా నీకీ మాటలు తప్పవు. ఈ స్థితిలో నిన్ను చూసి నా గుండె తరుక్కుపోతుందమ్మా. నీలో ఏం లోపం లేదని, కేవలం తెలిసీ తెలియని తనంతో అలా ప్రవర్తించావని డాక్టర్ చెప్పింది. ఎంతకాలమని ఇలా వుంటావ్! నీమీద వచ్చిన ఈ అపవాదు.. పోదు. మా మాట విను. నీ భర్త దగ్గరకు వెళ్ళు. కాళ్ళు చేతులు పట్టుకొని మీ నాన్నా వాళ్ళని బ్రతిమిలాడుతాడు"

తుషారకు భర్తపై ఏవగింపు వుంది. అతని దగ్గరకెళ్ళి పిల్లల్ని కనాలనే ఆశలేదు. అది తలుచుకుంటేనే ఇప్పటికీ రోమాలు నిక్కబొడుచుకుంటాయి.

"తుషార బాగా ఆలోచించి ఏ విషయం రేపు చెప్పు. తొందరలేదు. తీరిగ్గా ఆలోచించు. మా నిర్ణయాలను బలవంతంగా నీపై విధించలేము" తండ్రి కళ్ళల్లో సన్నటి కన్నీటి పొర.

* * *

అంత త్వరగా మరోసారి ఆ ఇంట్లో తుఫాను రేగుతుందని ఎవ్వరూ ఊహించలేదు. తుషార ఉద్యోగంలో చేరడానికి అపాయింట్‌మెంట్ లెటర్ పట్టుకొని వచ్చాడు ఆమె తమ్ముడు. ఆ లెటర్ చూడగానే తుషార బట్టలు సర్దుకోసాగింది.

"నువ్వు ఉద్యోగం చేస్తావా?" సూట్‌కేస్‌లో పెట్టుకోబోతున్న ఆమె చేతిలోని చీర లాగిపడేశాడు రాజేష్.

"అవును. చేయడానికే కదా అప్లై చేసింది" అంటూ కూల్‌గా క్రిందపడిన చీరను తీసి మడతపెట్ట సాగింది.

"చట్... నేనొప్పుకోను. ఆడది బజారుకెక్కడం మా ఇంటావంట లేదు"

"మీ ఇంటి వంటలగురించి నాకెందుకు! అయినా మీరొప్పుకునేది ఏమిటి! మీ అనుమతి కొరకు నేనేం ఎదురు చూడడంలేదు"

"నీకేమైనా పిచ్చి పట్టిందా! ఉద్యోగం చేసే ఆలోచన మానుకుని నోర్మూసుకుని పడి వుండు"

"మీరెంత మొత్తుకున్నా నా నిర్ణయం మారదు" సూట్‌కేస్ మూసి తాళం వేసింది.

"ఓహో పోనీకదా! పాపం అని జాలిపడి ఆశ్రయమిచ్చినందుకు బాగా మితిమీరిపోతున్నావే! ఏ ధైర్యం చూసుకుని నీకీ మిడిసిపాటు. అయితే గుర్తుంచుకో నువ్వు ఇంట్లోనుండి బయటకు అడుగుపెట్టిన మరుక్షణం నీకు నాకు ఎలాంటి సంబంధం వుండదు"

ఆ మాటతో ఆమె భయపడుతుందనుకున్నాడు.

"అదే నేను చెప్పాలనుకుంటున్నాను. నా పనులకు మీరు అడ్డురాకూడదు. లేనిపోని అధికారాలు చెలాయిస్తూ... మీరు చెప్పినట్లు పడి వుండమంటే మనిద్దరిమధ్య వున్నసంబంధాన్ని నేనే తెంచేసుకుంటాను"

ఊహించని తుషార జవాబుకు ప్రక్కలో బాంబు పడ్డట్టు ఉలిక్కిపడ్డాడు.

"నీ ఇష్టానుసారంగా ప్రవర్తించాలనుకునేదానివి ఇక్కడికెందుకొచ్చావ్?"

"భర్తయే దైవమనుకుని రాలేదు. మా వాళ్ళ మాట కాదనలేక, నాపై వచ్చిన ఈ అపవాదును తొలగించుకోవాలని వచ్చాను. అంతేకాని వదిలిపెట్టిన మగాడి క్రింద ఊడిగం చేయాలని మాత్రం రాలేదు"

ఆ నిజం జీర్ణించుకునే సరికి చాలాసేపు పట్టింది. అర్థం అయ్యాక కోపాన్ని ఆపుకోలేకపోయాడు.

"నా దగ్గరకు ఎందుకొచ్చావ్! ఈ ప్రపంచంలో మగాళ్ళు తక్కువయ్యారా! వేరేవాడిదగ్గరకు వెళ్ళినా నీ... తీరేదిగా"


"ఛ... ఛ ఆ పనిచేస్తే మీరు, ఈ సమాజం ఊరుకుంటారా! రాళ్ళతో కొట్టరూ! పరాయివాడివద్దకు వెళితే చెడిపోయిందని కులపు పెద్దలతో పంచాయతీ పెట్టరూ! పోనీ మనసుకు నచ్చినవాడ్ని చేసుకుందామంటే నన్ను మా వాళ్ళను కులంనుండి వెలివేస్తారు" ఒక్క క్షణం ఆగి తిరిగి అంది.

"నేను కనిపిస్తే చాలు ఒక్కటే చర్చ. నేను సంసారానికి పనికిరానని చులకనగా చూస్తారు. ఆడవాళ్ళు కనిపిస్తేనే పిచ్చిచూపులు చూసే మగవాళ్ళు నేను కనిపిస్తే తలలు తిప్పేసుకుంటారు. వీళ్ళందరి నోళ్ళు మూయించాలి. నేనూ మగాడికి పనికి వస్తానని రుజువు చేయాలి. నాపై వున్న ఈ మచ్చను తొలగించుకునే ప్రయత్నంలో నా తల్లిదండ్రులు తలొంచుకునే పని చేయలేను. అందుకే మీ దగ్గరకు వచ్చాను. శాశ్వతంగా మీదగ్గర వుండిపోదామని రాలేదు. అయినా మీకు పెళ్ళయింది. మీకు పెళ్ళవకుండా వుండివుంటే అది వేరే విషయం. ఇప్పుడు మీకో బాబుకూడా! ఆమెపై సవతిగా, ఆమెను క్షోభ పెడుతూ వుండలేను"

రాజేష్‌కు మాటలు రావడంలేదు. మూగగా ఆమెను చూడసాగాడు.

"బయటికెళితే ఇప్పుడుకూడా నన్ను ఆడిపోసుకుంటారు. కాని ఆ మాటలు భరించడంకన్నా మొగుడిని వదిలేసిందనే మాటలు సహించడం తేలికే. మూడు సంవత్సరాల క్రితం మీరు నన్ను అర్థం చేసుకోవటానికి ప్రయత్నించలేదు. కనీసం ఇప్పుడైనా అర్థం చేసుకుని క్షమించాలనిపిస్తే క్షమించండి"

సూట్‌కేస్ చేతిలోకి తీసుకుంది తుషార. అప్పుడూ, ఇప్పుడూ తుషార అతనికి అర్థంకాని పజిల్. చాటుగా ఈ సంభాషణంతా విన్న సుధ కళ్ళు చెమర్చాయి. ✱




## బడాయి



జూహీచావ్లా బిజీ బిజీ హీరోయిన్ అవుతోంది.

ఆమెకి సినిమాలు గురించి మాట్లాడ్డం అంటే భలే బోర్‌ట.

సినిమా వూసెత్తితే చాలు వద్దంటుంది.

"సినిమాలు తప్ప పాలిటిక్స్ స్పోర్ట్స్ లాంటి వాటి గురించి చెప్పండి వింటాను" అంటూ నొసట్లు చిట్లిస్తుంది.

ఇదోరకం బడాయికామోసు!

—ఆరెల్లెల్